మూడు సంవత్సరాల సాహితీ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తిచేసి, నాలుగో సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభసందర్భంలో కౌముది పాఠకులకి ప్రత్యేక ఆకర్షణలు.. వచ్చే సంచికనుంచీ..

మీకోసం తాజా సీరియల్స్..

## సింగిల్ డైరీ

"సహస్ర ఫణి విరాజితమై నాకు నీడలా వెన్నుకాస్తున్న కాలనాగు లాంటి సోమరి తనం, అలసత్వం నుండి నన్ను కాపాడడానికా అన్నట్లు నన్ను ఆవరించి, నాలో ప్రభవించే ఆలోచనా తరంగాలూ.. పెనుచీకటి మూకలతో మోడులా ఉన్న జీవితాన్ని ఆత్మానంద జ్యోతిర్ ప్రాంగణంగా మార్చిన అనేక తలపులు.. " అంతర్మథనాన్ని ప్రేరేపిస్తే..వాటికి అక్షరరూపమే ఈ డైరీ..సింగిల్ డైరీ..

రచయిత : ??????

## ద్రష్ట

దక్షిణభారతంపై దండెత్తి వచ్చిన మొదటి ముస్లిమ్ సేనాని మాలిక్ కాఫర్. మలబారు తీరం వరకూ చొచ్చుకువచ్చి మధురపై దాడి చేసిన మాలిక్ కాఫర్ సృష్టించిన మారణహోమం ఎంత దారుణమైంది? దాని పర్యవసానాలు ఏమిటి? అనేక చారిత్రకాధారాలు, చారిత్రక పాత్రలు, కాల్పనిక సన్నివేశాలతో రంగరించి నవతరం రచయిత సృష్టించిన సరికొత్త రచన..!

రచయిత : ??????

## జనారణ్యం

ఒక పెద్ద కథ అక్షరాల్లో ఇమిడితే అది నవల. ఆ కథలోంచి దృశ్యాలు పుడితే అది సినిమా. దృశ్యాల్లోంచి కథ పుడితే..? అదే నవలకీ సినిమాకీ మధ్యాంతరంగా ఉండే 'సినీవల'.చదువుతున్నంతసేపూ సినిమా చూస్తున్న అనుభూతిని కలిగించే సరికొత్త ప్రయోగం..!
పేరొందిన రచయిత కలంనుంచీ.. తాజారచన..!!

రచయిత : ??????

# ఈనాటి తరం కోసం ఆనాటి తరం నవలలు..మళ్ళీ

## మళ్ళీ రైలు తప్పిపోయింది

ఒక్క రాత్రి..ఒకే ఒక్క రాత్రి విజయవాడ రైల్వే ప్లాట్ ఫారమ్ పై జరిగిన కథ! నలభయ్యేళ్ళ క్రిందటే ఆంధ్ర పాఠకలోకాన్ని ఉర్రూతలూగించిన నవల. మధ్య మధ్య ఫ్లాష్ బ్యాక్‌ల కలనేతతో కొంగ్రొత్త పద గుంభనలతో అల్లిన భావబంధుర మనో వైజ్ఞానిక నవల!

**రచయిత: గొల్లపూడి మారుతి రావు**

## 888

అతడో గూఢచారి. న్యూయార్క్ నుంచీ ఢిల్లీకి కొన్ని రహస్యపత్రాలు తెస్తూ మధ్యలో మాయమయ్యాడు. ఆ పత్రాల కోసం అంతర్జాతీయ గూఢచారులు గద్దల్లా కాచుకుని ఉన్నారు.. డిటెక్టివ్ యుగంధర్‌కి ఈ కేసు పెద్ద సవాల్. దర్యాప్తు మొదలు పెట్టగానే యుగంధర్‌కి లభించిన బహుమతి ఒక ట్రంక్ పెట్టెలో శవం..! అడుగడుగునా సస్పెన్స్..! తెలుగులో మొట్టమొదటి స్పై నవల. ఆ రోజుల్లోనే 8 పునర్ముద్రణలు పొందిన నవల..!

**రచయిత: కొమ్మూరి సాంబశివరావు**

# ప్రతినెలా పలకరించే కొత్త శీర్షికలు

## రేడియో జ్ఞాపకాలు

30 సంవత్సరాలుగా ఆకాశవాణిలో పనిచేసిన రచయిత, కవి, విమర్శకుడు, కార్టూనిస్ట్, చిత్రకారుడు..నిర్వహిస్తున్న శీర్షిక. వృత్తిరీత్యా పరిచయమైన అనేకమంది ప్రముఖులతో తన అనుభవాలని ఆసక్తికరంగా నెల నెలా వివరించబోతున్నారు:

**నిర్వహణ: ???**

## భారతీయ సినిమాల్లో సజీవ స్త్రీపాత్రలు

ఈ రోజుల్లో ఐతే చాలా సినిమాల్లో స్త్రీ పాత్రలు కేవలం ఆటబొమ్మలుగా ఉంటున్నాయి కానీ దశాబ్దాలుగా వచ్చిన ఇండియన్ సినిమాని పరిశీలిస్తే స్త్రీ పాత్రలకి పెద్ద పీట వేసిన సినిమాలు ఎన్నో ఉన్నాయి. అన్ని భారతీయ భాషలనుంచీ స్త్రీ పాత్రలని ప్రధానంగా చిత్రీకరించిన ఉత్తమ సినిమా ..నెలకో పరిచయం. ఈ రంగంలో విశేషమైన కృషి చేసిన, చేస్తున్న ఫిలిమ్ జర్నలిస్ట్ నిర్వహిస్తున్న శీర్షిక.

**నిర్వహణ: ????**

## మనభారతం

పదివేల క్రిందటే ప్రపంచాన్ని ప్రభావితం చేసిన భారతదేశం గురించి అనేక ఆసక్తికరమైన చారిత్రక సత్యాలు.

**నిర్వహణ: డా.శివాజీ రావు**

## నెలకో నాలుగు పాటలు

తెలుగు చలన చిత్రరంగాన్ని మధుర స్వరాలతో సుసంపన్నం చేసిన గీతాలు..సాహిత్యం, సంగీతం..రెండూ కలిసి మీ ముందుకి..

## సాహితీ సంపద

ప్రాచీన, ఆధునిక సంస్కృతాంధ్ర  సాహిత్యాంశాలపై క్విజ్.. ప్రతి నెలా మీలోని సాహితీ సంపదకిది సరళమైన పరీక్ష..!

**నిర్వహణ: ప్రొ(రిటైర్డ్) కాశీ విశ్వనాథం**

## అమెరికా వంటింటి పజ్యాలు

అమెరికా జీవన విధానాన్ని హాస్య స్ఫోరకంగా వర్ణించే పజ్యాలు..! నవ్విస్తాయి..కవ్విస్తాయి..పక్కవారితో పంచుకోవాలనిపిస్తాయి. నవలలు, కథలు, శీర్షికలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మీ అభిమాన అమెరికా తెలుగు రచయిత కలంనుంచీ..ప్రతినెలా..!

**నిర్వహణ:????**